RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 104 ఆదివారం, ఫిబ్రవరి 09 2025 , పేజీలు - 4 వెల : 2/- | https://epaper.manaprajaprathinidhi.com | PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

# ఢిల్లీ పీఠంపై కమలదళం

## ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ

ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం
ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు
జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరా మం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవి నతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శని వారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు.

### ఆప్ నుంచి..కేజ్రీవాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

## ఇది ఢిల్లీ ప్రజలకు ముమ్మాటికీ పండగ రోజే

ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తాం
ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ
బిజెపి కార్యాయలంలో విజయోత్సవ సభలో మోడీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** ఆప్‌నుంచి..కేజ్రీవాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తామన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢిల్లీ వికాస్ , విజన్ కోసం ముందుకెళ్తామన్నారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢిల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిన విషయం తెలిసిందే. మొత్తం70 కి పైగా అసెంబ్లీ స్థానాలకు బీజేపీ48 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ ను దాటి 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టబోతుంది. బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సాహ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు అమిత్ షా, నడ్డాలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఢిల్లీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..ఆప్ అరాచకాలు.. ఆడంబరాలకు ఇది అంతం అన్నారు.. మూడో సారి లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాం. మోదీ గ్యారంటీలను ఢిల్లీ ప్రజలు నమ్మారు.. షార్ట్ కట్ రాజకీయాలకు షాకిచ్చి ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు.

### ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

*బిజెపికి అభినందనలు తెలిపిన కేజ్రీవాల్*



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. 47 సీట్లలో బిజెపి ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్య ంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆ యన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు.

### ఢిల్లీలో మారోమారు

## చేతులెత్తేసిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** కాంగ్రెస్ మరోసారి ఢిల్లీలో చేతులెత్తేసింది. ఒకప్పుడు ఢిల్లీ కోటను అప్రతిహతంగా ఏలిన హస్తం పార్టీ వరుసగా మూడో సారి కూడా సున్నా సీట్లకే పరిమితమై రిక్త హస్తాలతో మిగిలింది. చివరకు ఢిల్లీలో ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారిపోయింది. పంతాలకు పోయి తాను అవమానం పాలవడమే కాకుండా ఆప్ పార్టీకి కూడా కష్టాలు తెచ్చిపెట్టింది. 2008లో చివరిసారిగా ఢిల్లీలో అధికారం సాధించిన కాంగ్రెస్ ఆ తర్వాత క్రమంగా బలహీన పడింది. వ్యూహా త్మకంగా కాంగ్రెస్ చేసిన తప్పులు ఆ పార్టీతో పాటు ఆప్‌ను కూడా ఢిల్లీ ఎన్నికల్లో దెబ్బకొట్టాయి. ఇండియా కూటమిలో భాగస్వా ములైన కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్యన కొర



వడిన సమన్వయం బీజేపీకి కలిసి వచ్చింది. ఇన్నాళ్లూ ఆప్‌తో కలిసి బీజేపీని తిట్టిన కాంగ్రెస్, ఢిల్లీ ఎన్నికలకు వచ్చే సరికి ఆప్‌ను కూడా తీవ్రంగా విమర్శించింది. ఆ ద్వంద్వ నీతిని చాలా మంది హర్షించలేదు. అలాగే ఎన్నికల్లో నడిపించే నాయకుడు కూడా లేకుండా పోవడంతో కాంగ్రెస్ నామమాత్రపు పార్టీగా మిగిలిపోయింది. ఢిల్లీ పీఠాన్ని 1998లో గెలుచుకున్న కాంగ్రెస్ వరుస విజ యాలు సాధించి తనకు ఎదురు లేదని పించు కుంది. షీలా దీక్షిత్ నాయకత్వంలో 1998, 2003, 2008 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించింది. అయితే ఆ తర్వాత ఢిల్లీలో పరిస్థితి మారింది. 2012లో దేశ రాజధానిలో జరిగిన నిర్భయ ఘటన దేశం మొత్తాన్ని ఉలిక్కి పడేలా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతకు కారణమైంది. ఆ తర్వాత అన్నా హజారే, అరవింద్ కేజ్రివాల్ అవినీతిపై చేసిన వ్యతిరేక పోరాటం ఢిల్లీలోనే కాదు, దేశం మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించింది.

## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

### పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి

**ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధు లను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారా మన్ ను భట్టి విక్రమార్క మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్య వస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్య వస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ. 208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

## అసెంబ్లీ సాక్షిగా

### మాదిగలను అవమానించారు

**: మందకృష్ణ మాదిగ**



**హైదరాబాద్,ఫిబ్రవరి8:** నిండు అసెం బ్లీలో కేసీఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్య మాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే, 40 నిమి షాల ప్రసం గంలో రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ పేరు తీయకుండా అవమాని ంచారన్నారని, ఎన్నో ఏళ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోదీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకు న్నారన్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోటా తనతో పాటే నడిచిందన్నారు. తన 30 ఏళ్ల పోరాటంలో జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాలపై పోరాటం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న నరేంద్ర మోదీని, ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటానని అన్నారు.

### త్వరలోనే పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

## కసరత్తు చేస్తున్న భారతీయ రైల్వే శాఖ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతున్నది. ఇప్పటికే పలుమార్గాల్లో సెమిహైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. సుదూర ప్రయాణాల్లో విప్లవాత్మక మార్పులను వందే భారత్ స్లీపర్ రైలు తీసుకువస్తుందని రైల్వేశాఖ పేర్కొంది. రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తొలి వందే భారత్ స్లీపర్ ముంబయి- అహ్మదాబాద్ మార్గంలో 540 కిలోమీటర్ల దూరం ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించింది. 16 కోచ్‌లతో రైలు పరుగులు తీసింది. త్వరలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. ట్రయల్ రన్‌కు సంబంధించిన డేటాను విశ్లేషించిన అనంతరం ఆర్‌డీఎస్‌ఓ ÷నైల్ ధ్రువీకరణ పత్రం జారీ చేయనున్నది. రైల్వే సేఫ్టీ కమిషనర్ రైలును గరిష్ఠ వేగాన్ని పరిశీలించనున్నారు. ఈ ఏడాది జనవరి తొలివారం రైలు కోటాలో 30-40 కిలోమీటర్ల స్వల్ప దూరంలో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సమయంలో రైలు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకుని వెళ్లింది. వందే భారత్ స్లీపర్ రైళ్లు రాబోయే కాలంలో రాత్రి ప్రయాణాన్ని పునర్నిర్వహించబోతున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రోటోటైప్ విజయవంతమైన ట్రయల్ రన్ పూర్తి చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది మరో తొమ్మిది వందే భారత్ ట్రైన్ సెట్స్‌ను ఉత్పత్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తుంది. ఏప్రిల్, డిసెంబర్ మధ్య ఐసీఎఫ్ డెలివరీ చేయనున్నది. ఈ రైలులో మూడు కేటగిరిలు అందుబాటులో ఉంటాయి. ఇందులో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. మొత్తం 1,128 బెర్తులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. గత నెలలో భారతీయ రైల్వేశాఖ 24 వందే భారత్ స్లీపర్ రైలు 50 రేకుల కోసం ఆర్డర్ వచ్చింది. రాబోయే రెండేళ్లలో సిద్ధమయ్యే అవకాశం ఉంది.

## ఢిల్లీ ఎన్నికల్లో

## కాంగ్రెస్‌కు చావుదెబ్బ

**: హరీశ్‌రావు**



**హైదరాబాద్,ఫిబ్రవరి8:** ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కొట్టారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యా నా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరా జయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడ తాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు.

### కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి

## వెళ్తే వెంటపడి మరీ తంతారు

**అసమర్థ పాలనతోనే వారికి ఈ దుస్థితి**

**: మాజీ మంత్రి కేటీఆర్**



**హైదరాబాద్,ఫిబ్రవరి8:** సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలన వల్ల ఆ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని, ఒకవేళ వెళితే మాత్రం వెంటపడి మరీ తం తారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బ యట తిరిగే అవకాశం లేదని చెప్పారు. ప్ర జలు తిడుతున్న తిట్లకు రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్లు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని ఆరోపించారు. తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని చెప్పారు. సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్‌ఎస్ కార్య కర్తల ఆత్మీయ సమావేశం శనివారం తెలం గాణ భవన్‌లో జరిగింది. స్థానిక ఎన్ని కలపై బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. 140ఎకరాల భూమి కోసం కొడంగల్‌లోని ఒక ఊరికి 450మంది పోలీసులను సీఎం రేవంత్ పంపించారని ఆరోపించారు. తెలంగాణలో పేదవాళ్లు బతుక వద్దా అని ప్రశ్నించారు. ఖచ్చితంగా వాళ్ల ఇళ్ల ను, దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడతా రని అన్నారు. అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడని.. కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అను బంధం ఉందని తెలిపారు.

### స్థానిక ఎన్నికలకు

**స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం**



**హైదరాబాద్,ఫిబ్రవరి8:** స్థానిక సం స్థల ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఎన్నికల సం ఘం స్పీడ్‌ను పెంచింది. ఎన్నికల నిర్వ హణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మా స్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది.

# ఢిల్లీ లో బిజెపి కార్యకర్తల వల్లనే విజయం



**మనప్రజాప్రతినిధి//ఢిల్లీ :** ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చేపురి విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ డిల్లి ప్రజలు అవినీతి లేని సమాజం కోసం ధర్మం కోసం పనిచేసే బిజెపికి ఓట్లు వేస్తారు అవినీతి ప్రభుత్వమైన ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని మట్టి కార్పించిన ఢిల్లీ ప్రజలకి మరియు కార్యకర్తలకు పేరుపేరునా శుభాభివందనం తెలుపుతూ ఇంతటి విజయాన్ని కృషి చేసిన బిజెపి జాతీయ అధ్యక్షుడు శ్రీ జేపీ నడ్డ గారికి ధన్యవాదములు అలానే మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి మరియు డిల్లి బిజెపి కార్యకర్తలకు డిల్లి లో 45 సీట్ల పైచిలు కు బిజెపి విజయం సాధించి తిరుగులేని శక్తిగా అటు ఢిల్లీలో ఎదిగింది అరవింద్ కేజ్రీవాల్ తన అవినీతి సొమ్ముతో ఢిల్లీలో గెలవాలని ఆశించి ప్రజలు ఇచ్చిన తీర్పుకు భంగపాటు తప్పక మానలేదు అతడు కూడా ఘోర ఓటమిపాలై అవినీతి పాల్పడిన ప్రతి నాయకున్ని ఓడించే సత్తా ప్రజలకు మాత్రమే ఉందని మరొకసారి ఢిల్లీ ప్రజలు రుజువు చేశారు ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ అనేది దేశంలోనే అవినీతి లేని ప్రభుత్వం గా ప్రజల మనల్ని పొందింది 27 సంవత్సరాలు గా పైచిలుకు అధికారం లేక ఢిల్లీలో ప్రజలు పక్షాన కొట్లాడినందుకు బ్రహ్మ రథం పట్టారు ఢిల్లీ ప్రజలు ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ జరగబోయే స్థానిక ఎలక్షన్లలో కూడా బిజెపి సత్తా చాటుతుంది కార్యకర్తలలో మరింత జోష్ పెరిగిందని సందర్భంగా తెలియజేస్తున్నాం దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన కూడా ప్రజలు బీజేపీ వైపు ఉన్నరు అని రుజువు చేశారు తెలంగాణలో లో కూడా కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో పాతాళ లోకానికి తొక్కనికి సిద్ధంగా ఉన్నారు ఆరు గ్యారెంటీ లు అని చెప్పి ఒకటి కూడా పూర్తిగా అమలు చేయని కాంగ్రెస్ పార్టీ ని ఒక సంవత్సర కాలంలోనే తెలంగాణ లో వ్యతిరేకత వచ్చింది ప్రజలను అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓడించనికి సిద్ధంగా ఉన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాడిద గుడ్డు అని పదే పదే అనే రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ లో అదే గాడిద గుడ్డు డిల్లి ప్రజలు ఇచ్చారు అని అన్నారు.

# దివ్యాంగుల ఆశ్రమానికి ఆర్థిక సహాయం



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 08 :** సత్తుపల్లి పట్టణంలోని సిద్ధారం రోడ్డులో గల దివ్యాంగుల సేవ ఆశ్రమానికి తోటకూర శ్రీనివాస రాజు అనే రైతు తన కుమార్తె అలేఖ్య వర్మ పుట్టినరోజు సందర్భంగా రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తంతో ఆశ్రమ నిర్వాహకులు వలపర్ల రవికుమార్ శుక్రవారం ఆశ్రమంలో దివ్యాంగులకు, వలస కూలీల పిల్లలకు , నిరుపేదలకు అన్నదానం చేశారు. ములగల పాటి లీలావతి మొదటి వర్ధంతిని పురస్కరించుకొని ఆమె భర్త రాధాకృష్ణమూర్తి శనివారం వికలాంగులకు అన్నదానం చేశారు. ప్రతి ఒక్కరు తమ శుభకార్యాలు ఆడంబరంగా చెయ్యకుండా ఇలా విలలాంగులతో నిరు పెదాలతో చేసుకొని రాబోయే తరాలకు స్ఫూర్తిని ఇవ్వాలని ఆశ్రమ నిర్వహకులు పత్రిక ప్రకటనలో కోరారు.

# కార్మిక పక్షపాతి జనక్ ప్రసాద్ పై విమర్శలు మానుకోవాలి



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 08 :** స్థానిక సత్తుపల్లిలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు కార్మిక పక్షపాతి , కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేసే నాయకుడు తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పై టీబీజీకేఎస్ నాయకులు విమర్శించడం సరికాదని అన్నారు. జనక్ ప్రసాద్ సింగరేణి ఉద్యోగుల వారసులు సుదీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్నటు వంటి వయోపరిమితి పెంపు విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి యాజమాన్యాన్ని ఒప్పించి 35 – 40 సంవత్సరాల వయసు పెంపు చేపించారని ,సింగరేణి కార్మికులకు ఎలాంటి చెల్లింపులు లేకుండా కోటి రూపాయల ఇన్సూరెన్స్ కవరేజ్ చేపించిన ఘనత కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ అని తెలియజేశారు. కార్మికుల పక్షాన నూతన హక్కుల సాధనకు ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.ఎం చర్చల ప్రతినిధి చెన్నకేశవరావు , బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , సెంట్రల్ కమిటీ నాయకులు రామారావు , అశ్వక్ , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ – సి.హెచ్.పి ) , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , ఐవీ రెడ్డి , సురేష్ , రషీద్ , తిరుమల రావు , రమేష్ , సుందర్ , రవిబాబు , మున్వర్ ఖాన్ , మాటేటి రమేష్ , అన్వర్ జానీ , నరేందర్ , పొట్టి కిరణ్ , కొమురయ్య , నాగేందర్ , మోసిన్ , చెరుకు రాజు , సుదర్శన్ , దాసరి శ్రీనివాస్ , శ్రీధర్ , సుధాకర్ , రాజేందర్ , లింగమూర్తి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం




**మనప్రజాప్రతినిధి//జనగామ :** జనగామ నియోజకవర్గం నర్మెట్ట మండలం వెల్దెండ గ్రామానికి చెందిన పాతూరి మధుసూదన్ రెడ్డికి గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతుండగా, వైద్యానికి పెద్ద మొత్తము లో డబ్బులు అవసరం పడగా, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిరెండులక్షలరూపాయల (2,00,000) మంజూరు చేయించారు మంజూరు పత్రాన్ని భాధిత కుటుంబసభ్యులకు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహ, మాజీ ఎంపీటీసీ భూపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధు, బుస్స అంజయ్య, మచ్చుపాడు గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి కన్నబోయిన రామకృష్ణ, మాజీసర్పంచ్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఢీల్లీలో బీజేపీ గెలుపు దేశానికి మలుపు

### దేశ రాజధాని అభివృద్ధి కోసమే ఢిల్లీలో బీజేపీ విజయం

### శ్రీకాళహస్తిలో కోలాహలంగా బీజేపీ శ్రేణుల విజయోత్సవ వేడుకలు



**శ్రీకాళహస్తి//ప్రజాప్రతినిధి :** కోలా ఆనంద్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి పట్టణంలోని బెరివారి మండపం కూడలి వద్ద బీజేపీ నేత కోలా ఆనంద్ నేతృత్వంలో భారీ స్థాయిలో విజయోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కారు వలన ఢిల్లీ అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ దేశాన్ని నాశనం చేస్తే.. కేజ్రీవాల్ ఢిల్లీని భ్రష్టుపట్టించారు. వాయు, రాజకీయ కాలుష్యం తో కలుషితం జరిగిందన్నారు. ఈ గెలుపు ఢిల్లీ అభివృద్ధికీ మలుపు అని హితవు పలికారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్వీ రమణ, పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, చిలకా రంగయ్య, సొట్ట సుకుమార్, బగీర్తి వెంకటేష్, కోలా గోవర్ధన్, కుప్ప ప్రసాద్, ధర్మయ్య యాదవ్, కూనాటి నాగరాజు, కోనేటి అయ్యప్ప, మోదుగుల నాగరాజు, రాఘవలు నాయుడు, హరీష్, మురళీ, వెంకటసుబ్బయ్య, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, అముదల మునిరాజ, కటికం చెందు, లింగబతిన గోపాల్, డక్కిలి శివ, నారాయణ, బొక్కసం యుగంధర్, కనపర్తి రవి తేజ, చొక్కాని రవిచంద్ర, పుచ్చకాయలు రమేష్ యాదవ్, హరి, డిల్లీ, రాజనాల, బిందు కుమార్, చిత్తికాటు బాలాజీ, గిరిధర్ సాయి, చైతన్య, సిద్ధూ, ప్రదీప్, తులసి, పవన్, నాని, గాలి రమేష్ నాయుడు, అబ్దుల్లా, పేట సుబ్రమణ్యం తదితులున్నారు.

# చాముండేశ్వరి ఆలయం దగ్గర గుర్తుతెలియని శవం

### తెలిసినవారు పోలీస్ స్టేషన్ ఫోన్ చేయగలరు



**మనప్రజాప్రతినిధి// ఫిబ్రవరి 8 :** తేదీ:-08-02-2025 నాడు చాముండేశ్వరి ఆలయానికి సమీపం లోని నదిలో గుర్తు తెలియని మగ వ్యక్తి శవము ఉన్నది వయసు 30u35 సం"ల మధ్య వయస్సున్న మృతదేహం ఉన్నది మృతుడు 5.1అడుగుల ఎత్తు ఉంటుందని, లేత ఆకుపచ్చ రంగు చొక్కా, మృతదేహంపై యాష్ కలర్ ప్యాంట్, తలపై వెంట్రుకలు, నల్ల గడ్డం,ఉన్నది పైన ఫోటో లోఉన్న వ్యక్తిని గుర్తుపట్టినచో ఈ క్రింది నెంబర్ లకు సమాచారము ఇవ్వగలరని మనవి.

చిలిపిచెడ్ 8712657943

చిలిపిచెడ్ 8712576121

# నేడు సత్తుపల్లి వెంగళరావు నగర్ మేరాజ్ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం ల గొప్ప ఆధ్యాత్మిక సమ్మేళనం(ఇస్తెమా)






**సత్తుపల్లి మన ప్రజా ప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 08 :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం స్థానిక వెంగళరావు నగర్ కాలనీ లోని మేరాజ్ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అనగా 09.02.2025 వ తేదీన ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ముస్లిం ల గొప్ప ఆధ్యాత్మిక బహిరంగ సభ జరుగుతుందని ఈ యొక్క బహిరంగ సభలో ముఖ్య అతిథిగా తెలుగు ప్రసంగీకులు అబ్దుల్ రెహమాన్ గుంటూరు, ముఫ్తి మహమ్మద్ అహ్మద్ ఉర్దూ ప్రసంగీకులు ఖమ్మం, తెలుగు ప్రసంగీకులు విజయవాడ నుండి షేక్ కౌసర్, ఉర్దూ ప్రసంగీకులు ఖమ్మం నుండి మహమ్మద్ ముస్తఫా ,ఉర్దూ ప్రసంగీకులు మడగూరు నుండి మహమ్మద్ హిసాముద్దీన్ తదితరులు పాల్గొంటారని, స్త్రీల కొరకు ప్రత్యేక పరదా సౌకర్యం కల్పించామని బహిరంగ సభ అనంతరం అందరికీ భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేశామని మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.సత్తుపల్లి పట్టణంలో స్థానిక వెంగళరావు నగర్ కాలనీలో జరుగుతున్నటువంటి ముస్లింల ఆధ్యాత్మిక సమ్మేళనానికి సత్తుపల్లి పట్టణానికి చెందిన మరియు పరిసర ప్రాంత గ్రామాల ముస్లిం సోదర సోదరీమణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మేరాజ్ మస్జిద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి మరియు కమిటీ సభ్యులు కోరడం జరిగింది.

# కులగణనతో సామాజిక న్యాయం

### కోఆర్డినేటర్ పంజా చిరంజీవి యాదవ్



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగనలతో బీసీలకు సామాజికంగా రాజకీయంగా న్యాయం జరుగుతుందని కొండపాక మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి యాదవ్ అన్నారు. శనివారం రోజు దుద్దెడలో చిరంజీవి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ముఖ్యంగా ముదిరాజులకు పెద్ద ఎత్తున అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు, కులగననా చేయడంతో బీసీల జనాభా లో ముదిరాజుల శాతం రాష్ట్రంలోనే ఎక్కువగా ఉందని తేలిందన్నారు, దేశంలో ఎక్కడలేని విధంగా బీసీ కులగనను నిర్వహించినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు అన్నారు.

# మెరిట్ స్కాలర్షిప్ లో విద్యార్థుల ప్రతిభ

### పదిమంది విద్యార్థుల ఎంపిక.

### 100లో 33 మంది సత్తుపల్లి మండలం వారే.

### జిల్లాలో కాకర్లపల్లికి రెండవ స్థానం



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 08 :** జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు సత్తుపల్లి మండలం కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఖమ్మం జిల్లాలో మొత్తం100 మంది విద్యార్థులను ఈ ఉపకార వేతనానికి ఎంపిక చేయగా వారిలో సత్తుపల్లి మండలానికి చెందిన వారు 33 మంది ఎంపికయ్యారు. అత్యధిక సంఖ్యలో ఉపకార వేతనానికి ఎంపిక అయిన జాబితాలో జిల్లాలో సత్తుపల్లి మండలానికి ప్రథమ స్థానం దక్కింది.ప్రతి సంవత్సరం జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు కాకర్లపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. శుక్రవారం ఈ ఫలితాలు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఇటీవ ల ప్రతిభ పరీక్ష నిర్వహిస్తుంది. ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి 4 సంవత్సరాల పాటు సంవత్సరానికి రూ .12 వేల చొప్పున స్కాలర్షిప్ అందజేస్తారు. ఉపకార వేతనానికి అర్హత సాధించిన జాబితాలో సంఖ్యాపరంగా కాకర్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు .జిల్లా మొత్తం మీద 100 మంది విద్యార్థులను ఉపకార వేతనానికి ఎంపిక చేయగా వారిలో 10 మంది విద్యార్థులు కాకర్లపల్లి హైస్కూల్ నుంచి ఎంపిక కావడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ . రాజేశ్వర రావు (సత్తుపల్లి మండల విద్యాధికారి) హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు మేడా సత్యనారాయణ ,జల్లిపల్లి మురళి, నాతి రమేష్ లతో పాటు వీరికి తోడ్పాటు అందించిన ఇతర ఉపాధ్యాయులను రాజేశ్వరరావు అభినందించారు.

# నేడు పాల్వంచ మండలం కిన్నెరసాని మదర్సా అరబియా దారుస్సలాం లో దస్తర్బందీ కార్యక్రమం



**పాల్వంచ మన ప్రజా ప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 8 :** కొత్తగూడెం భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసాని లో గల జామేమస్జిద్ అరబియా దారుస్సలాం అరబ్బీమదరసా లో ధార్మిక విద్య అభ్యసించి విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు ఇచ్చి,సన్మానించే కార్యక్రమం దస్తర్బంది ఆదివారం నాడు తేదీ 09.02.2025 ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం జొహర్ నమాజ్ వరకు జరుగుతుందని జామే మస్జిద్ అరేబియా కిన్నెరసాని మదర్సా కమిటీ నిర్వాహకులు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మౌలానా ముఫ్తి అహ్మదుల్లా నిసార్ హైదరాబాద్ తో పాటు ప్రముఖ మదర్సా హాజా నిర్వాహకులు ఫుర?న్, మహమ్మద్ అన్వర్, సయ్యద్ మునీమ్ ,మౌలానా జుల్ఫికర్ ఖాశ్మీ ,కుంట ఛత్తీస్ ఘడ్ ,ముఫ్తి మహమ్మద్ అబ్దుల్ గఫార్ నోమాని తదితర ప్రముఖులు పాల్గొననున్నారు.స్త్రీల కొరకు ప్రత్యేక పరదా సౌకర్యం కల్పించామని, కార్యక్రమం అనంతరం అందరికీ భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమం లో అత్యధిక సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సీనియారిటీ ప్రాతిపదికగా ఎన్నికల విధులు కేటాయించాలి

## టి ఎస్ యు టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ, 08 ,ఫిబ్రవరి :** రానున్న స్థానిక ఎన్నికల్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు సీనియారిటీ ప్రకారం కేటాయించాలి అని టి ఎస్ యు టి ఎఫ్ రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పర్కాల రవిందర్, జంగిటి రాజు లు డివిజనల్ పంచాయతి అధికారి నరేష్ గారిని కలిసి కోరారు. గతంలో జరిగిన పొరపాట్లు జరగకుండా చూడాలని గతంలో జూనియర్లకు ప్రిసైడింగ్ అధికారులుగా సీనియర్లకు ఏపీవో ఓపిఓ లుగా విధులు కేటాయించారని ఈ సారి అలాంటివి జరగకుండా చూడాలని సీనియారిటీ ప్రాతిపదికగా విధులు కేటాయించాలని మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధ్యపడుతున్న వారికి, ఫిజికల్లి చాలెంజ్డ్ వారికి, వితంతు మహిళలకు, బాలింత ఉద్యోగులకు విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన ప్రాతినిథ్యం చేశాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పర్కాల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, జిల్లా కార్యదర్శి వద్యారం మధుసూదన్ గార్లు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి వేడుకలకు ఆహ్వానం అందించిన ఉత్సవ కమిటీ సభ్యులు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 08 :** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 14న నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు, ఈ సందర్భంగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డికి తన క్యాంప్ ఆఫీసులో ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రాయికోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006 2007

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన ప్రతిక ఫిబ్రవరి 8 :** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నాన్నటువంటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన 2006,2007 బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థులు మరియు అప్పటి ఉపాధ్యాయులు ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని ఆప్యాయతతో పలకరించుకొని వారి చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఎక్కడెక్కడో స్థిరపడ్డావారంతా ఒక చోట చేరి గత అనుభవాలను నెమరువేసుకున్నారు. ఎన్నో సంవత్సరాల తరువాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకొని అప్పుడు నేర్చిన విద్యనే ఇప్పుడు ఎంతో ఉపయోగపడుతుందని వారు వారు చేస్తున్న ఉద్యోగాలను పనులను మరియు పాత గుర్తులను గుర్తుచేసుకుంటూ గత వారం రోజుల నుండి పూర్వవిద్యార్థులందరు ప్రణాళిక రూపొందించుకొని ఫిబ్రవరి 8 నా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. యొక్క కార్యక్రమం లో గురువులపై పాటలతో నృత్యాలు చేస్తూ పూర్వ విద్యార్థులందరు ఉపాధ్యాయు లందరికి మెమొంటో లు శాలువాలతో ఘనంగా సత్కరించారు విద్యార్థులు మాట్లాడుతూ ఇలా ఎన్నో సంవత్సరాలకు ఎక్కడెక్కడో స్థిరపడ్డావారంతా పూర్వవిద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతగానో ఆనందనిచ్చిందని తమ ఉపన్యాసలతో పేర్కొన్నారు.

ఇలా కలుసుకోవడం ఈ జన్మకి చాలా సంతోషంగా ఉందని అలాగే అప్పటి ఉపాధ్యాయులు మాకు చెప్పిన చదువు ఈ రోజుల్లో ఒక ఉన్నత స్థాయికి తీసుకెళ్లిందని వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేసుకున్నారు.

# భాజపా ఆధ్వర్యంలో చేగుంట లో సంబరాలు



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట , ఫిబ్రవరి 8 :** ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని చేగుంట మండల అధ్యక్షుడు చింతల భూపాల్,ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి మొగించడంతో మండల కేంద్రంలో భాజపా శ్రేణులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చింతల భూపాల్ కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అవినీతి అమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ఓటర్లు వారి చీపురుతోనే ఊడ్చేశారన్నారు. కేజ్రీవాల్ అవినీతిపరుడు అని గుర్తించి ఢిల్లీ ఓటర్లు వారిని ఢిల్లీ పీఠం నుంచి దొబ్బేసి..ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై ఢిల్లీ పీఠం ఎక్కించారన్నారు. ఇక కాంగ్రెస్ దేశంలో ప్రజలకు వ్యతిరేకంగా పోరాటాలు, ప్రజలకు అవసరం లేని మాటలు, ప్రజలు ఇక నమ్మరు అనే విషయం తేటతెల్లమైందన్నారు. . ఇక మన రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బిజెపి విజయ దుందుభి మోగించాలని, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి,ఎన్నికలలో అత్యధిక సీట్లు గెలుచుకునే దిశగా ప్రయత్నం చేయాలని, సమైక్య భావనతో అందరం కలిసి పోరాడి మెజార్టీ సీట్లు సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు కరణం గణేష్ రవి కుమార్, అసెంబ్లీ కో కన్వీనర్ గోవింద్ కృష్ణ, ఉపాధ్యక్షులు మేకల రమేష్ ప్రధాన కార్యదర్శి కుమ్మరి నర్సింలు , బాహుబలి నాగరాజు, సీనియర్ నాయకులు రఘువీర్ , వేణు బిక్షపతి, సత్యం, సోమ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో బిజెపి కార్యకర్తల సంబరాలు

**చేర్యాల//మనప్రజాప్రతినిధి :** ఢిల్లీలో 26 సంవత్సరాల తర్వాత బిజెపి విజయం సాధించినందుకు ఈరోజు చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు ఆధ్వర్యంలో బాణాసంచ కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి కుంభ కోణాలతో ప్రజలు తీవ్రంగా విసిగిపోయి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడం చరిత్రత్మిక తీర్పు ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈరోజు సుస్థిరమైన పాలన నీతివంతమైన పాలన స్వచ్ఛమైన పాలన అది కేవలం భారతీయ జనతా పార్టీ ద్వారానే సాధ్యమైతుందని ఆ దిశగా ప్రజలు గుర్తించి అఖండమైన ఘనవిజయన్ని అందించి ఢిల్లీ పీఠంలో భారతీయ జనతా పార్టీకి ఒక స్థానం కల్పించడం శుభసూచకం అదేవిధంగా ప్రజలను అన్ని వర్గాలను అన్ని కుల మతాలకు అతీతంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని నమ్మకంతోని ఇవ్వడం జరిగింది ఈరోజు ఢిల్లీ ప్రజలు మంచి తీర్పు ఇవ్వడం జరిగింది అదేవిధంగా రేపు జరగబోయే కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీకి రేపు అధికార అధికారంలోకి రావడం ఖాయం అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపిటిసి జడ్పిటిసిలు భారతీయ జనతా పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు రాబోవు రోజులలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు,నర్ర మహేందర్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమా సురేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, బిజెపి సీనియర్ నాయకులు ముచ్చంతుల సిద్ధారెడ్డి, పూర్మ సంజీవరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాటం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ఢిల్లీలో బిజెపి ఘనవిజయం

### దాదాపు 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై కాషాయం జెండా
### బిజెపి అఖండ విజయం సాధించడంతో కొండపాకలో సంబరాలు
### బిజెపి మండల అధ్యక్షుడు నీల సత్యం

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సంధించిన సందర్భంగా కొండపాక మండలంలో దుద్దెడ ఎక్స్ రోడ్ వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు నీల సత్యం (ముదిరాజ్) ఆధ్వర్యంలో సంబరాలు చేసుకుంటూ టపాసులు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటున్నామ న్నారు.



ఈ సందర్భంగా నిల సత్యం మాట్లాడుతూ...27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణకు డిల్లి పజ్రలు మోడీ గారి పభ్రుత్వన్నీ బలపరుస్తూ బిజేపి పార్టీని ఆదరించి, హక్కున చెర్చుకున్నం దుకు..ధన్యవాదాలు తెలుపుతూ... అవినీతిలో పీకల్లోతు కూరుకుపోయిన ఆప్ పార్టీకి బుద్ధి చెప్పి దేశవ్యాప్తంగా నీతి నిజాయితీతో సుపరిపాలన అందిస్తున్న బిజెపి ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారని దేశం మొత్తం మోడీ మోడీ అంటుంది.. అని దేశం లో ఎక్కడ చూసినా కషాయం జెండా ఎగుర్తుంది. అని రాబోయే రోజుల్లో తెలంగాణ లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని దిమ వ్యక్తం చేశారు, దీంతో దేశవ్యాప్తంగా బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు, బిజెపి అఖండ విజయం సాధించడంతో కొండపాకలో సంబరాలు జరుపుకుంటున్న మన్నారు.ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షుడు కాట రమేష్ ,ప్రధాన కార్యదర్శి భాషమైన ప్రశాంత్, అధ్యక్షలు తాళ్ళపాల్లి ప్రవీణ్ గౌడ్, కిసాన్ మోర్చ అధ్యక్షుడు తుపుడు స్వామి ,కార్యదర్శి అభిలాష్ రెడ్డి,కిషనరావు ,దమ్మక్కపల్లి బూతు అధ్యక్షులు శివారెడ్డి,సతీష్, సొప్పరి సాయి,తటోజీ రమేష్, నాగరాజు, వడ్లకొండ మధు తదితరులు పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక) :** నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నీటిపారుదల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భార్గవ్ సైదులు , మాజీ జెడ్పిటిసి రాపోలు నర్సయ్య మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ లు మాట్లాడుతూ... గత ఆగస్టు నెలలో ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రాలకు అప్పగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని గౌరవించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో



ఎస్సీ వర్గీకరణను వర్గీకరించేందుకు అసెంబ్లీ సాక్షిగా ఆమోదించి నందుకు గాను మా జాతి తరపున పాదాభివందనాలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. మాదిగలకు న్యాయం చేస్తూ వర్గీకరణ బాధ్యతలు మోస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి కి మా జాతి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగ ఆర్కె , మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగ అజయ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీను , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ సిద్ధపంగ సైదులు , పాండు నాయక్ , కాంగ్రెస్ పార్టీ మచ్చ గోపాల్ , పల్లె భాస్కర్ , మహేష్ వీరబాబు , వెంకటేష్ , వెంకన్న , దార వెంకటేష్ , కర్ణాకర్ , నరేందర్ , వడ్లమూడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్లేపల్లి టోల్గేట్ అర్ధరాత్రి ప్రారంభం

# నిబంధనలకు విరుద్ధంగా

### అరకొర వసతులతో చిల్లేపల్లి టోల్ గేట్ ప్రారంభం....?
### నిబంధనలు పాటించని చిల్లేపల్లి టోల్ గేట్ అధికారులు
### నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాము
### రాత్రికి రాత్రే టోల్గేట్ ప్రారంభం
### సరైన వసతులు లేకుండా
### పాత నిబంధనలే పాటించాలి
### గతంలో టోల్గేట్ వారు 20 కిలోమీటర్ల పరిధిలో వాహనాలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం
### నేడు అదే నిబంధనలు పాటించాలి
### టోల్గేట్ యాజమాన్యం మెడలు వంచ్చుతాం
### ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను డిమాండ్

**నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి :** చిల్లేపల్లి టోల్గేట్ లో గత నిబంధనలే పాటించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను డిమాండ్



చేశారు.శనివారం నాడు ఆయన నేరేడుచర్ల పట్టణ మరియు మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ....గతంలో టోల్గేట్ వారు 20 కిలోమీటర్ల పరిధిలో వాహనాలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారని, నేడు అదే నిబంధనలు పాటించాలని, అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు అర్ధరాత్రి పూట ఎవరికీ తెలియ చెప్పకుండా అర్థాంతరంగా ఎందుకు టోల్గేట్లు ప్రారంభించారని, పూర్తి వసతులు ఏర్పాటు చేసిన తర్వాతే ప్రారంభించాలని ఆయన ప్రశ్నించారు.గతంలో టోల్ గేటు ప్రారంభించే ముందు సంబంధిత రోడ్లు భవనాల శాఖ మంత్రి తో పాటు స్థానిక



శాసనసభ్యులను స్థానిక ప్రజాప్రతినిధుల,ప్రజల సమక్షంలో ప్రారంభించిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు.

ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా పాల్పడితే ఏఐవైఎఫ్ తో పాటు అన్ని ప్రజాసంఘాలను సామాజిక సంస్థలను కలుపుకొని ఉద్యమం చేసి టోల్గేట్ యాజమాన్యం మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమర్రాజు వెంకట్ పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు పరికె భరత్, వివేక్,జయత్ నక్క వెంకట్ ఎస్కే సైదా ఉన్నారు.


# నిమ్మపల్లి గ్రామంలో కల్లుగీయడానికి వెళ్లి గీత కార్మికుడు మృతి

**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ, 08 ,ఫిబ్రవరి :** ఫిర్యాదు దారు అయినా దొంతర వేణి సాయి కృష్ణ //తండ్రి రాజారాం వయసు 30 సంవత్సరాలు కులం గౌడ్ కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామస్తుడు తన తండ్రి దొంతర వేణి రాజారాం తండ్రి// నరసయ్య, వయస్సు 72 సంవత్సరాలు, కులం గౌడ్ అనునతడు తేదీ 07,02.2025 రోజున సాయంత్రం అందాద 5:30 గంటలకి కళ్ళు గీయడానికి నిమ్మపల్లి గ్రామ శివారులోని తాళ్లలకు వెళ్లి నాడని సాయంత్రం ఏడు గంటలు అయినగాని ఇంటికి రాకపోయేసరికి తాను తన స్నేహితులతో కలిసి వెళ్లి వెతకగా తన తండ్రి బైక్ వాగు ఒడ్డున ఉన్నదని కొంత ముందుకి వెళ్లి




చూడగా బొప్పన బుచ్చయ్య యొక్క పొలంలోని తాటి చెట్టుకు మోకు తగిలేసి ఉందని కొంత దూరంలో ఒడ్డు పైన ముత్తాదు, గుయ్యి, సెల్ ఫోను పెట్టి ఉండి వోడ్డు కింద తన తండ్రి బోర్ల పడి ఉండగా తాను లేపి చూడగా స్పృహ కోల్పోయి ఉండి ముక్కులో నుండి కొద్దిగా రక్త శ్రావమై ఉన్నదని వెంటనే ఆంబులెన్స్ ని పిలిపించి ప్రభుత్వ ఆసుపత్రి సిరిసిల్లకి తరలించగా డాక్టర్ గారు పరీక్షించి అందాద తొమ్మిది గంటలకి చనిపోయినాడు అని చెప్పినాడని తన తండ్రి అనారోగ్యం తో చనిపోయినట్లు అనిపిస్తుందని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## మీ కంటి చూపు బాగుందా.. అయితే ఈ చిత్రంలో దాక్కున్న మరో మనిషిని 10 సెకన్లలో కనుక్కోండి చూద్దాం..



ఆప్టికల్ ఇల్యూషన్, ఫజిల్ చిత్రాలు మన కంటి చూపునకు పెద్ద పరీక్ష పెడుతుంటాయి. కొన్ని ఫజిల్ చిత్రాలైతే సమాధానం దొరకని ప్రశ్నలా మిగిలి పోతుంటాయి. అయినా చాలా మంది అలాంటి పజిల్స్‌ను పరిష్కరిం చేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. అయితే ఇలాంటి వాటికి సమాధానాలు తెలుసు కోవడం వల్ల మనలో మేథోశక్తి పెరగడంతో పాటూ మానసికోల్లాసం కూడా కలుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని తాజాగా మీ కోసం ఓ ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రాన్ని తీసుకొచ్చాం. ఈ చిత్రంలో దాక్కుని ఉన్న మరో మనిషిని 10 సెకన్లలో కనుక్కునేందుకు ప్రయత్నించండి. సోషల్ మీడియాలో ఓ ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రం తెగ వైరల్ అవుతోంది. ఇక్కడ మీకు కనిపిస్తున్న చిత్రంలో ఓ వేటగాడు చేతిలో గొడ్డలి పట్టుకుని అడవిలో నడుస్తూ వెళ్తుంటాడు. తలపై టోపీ పెట్టుకున్న అతడి భుజంపై ఓ గద్ద కూడా వాలి ఉంటుంది. వేటాడటం కోసం వెతుకుతున్న అతను.. దూరంగా జంతువులేమైనా ఉన్నాయా.. అనుకుంటూ వెతుకుతుంటాడు. అతడికి వెనుక పెద్ద పెద్ద వృక్షాలను చూడొచ్చు. అలాగే పెద్ద రాళ్లు కూడా ఉంటాయి. ఆ పక్కనే ఓ సరస్సు కూడా ఉంటుంది. ఆకాశంలో మేఘాల మధ్యలో ఓ పక్షి కూడా ఎగురుతూ ఉంటుంది. ఇంతవరకూ అంతా బాగానే ఉంది కానీ.. ఇక్కడే మీ కంటికి పెద్ద పరీక్ష పెడుతున్నాం. ఈ చిత్రంలో ఒక్క వేటగాడు తప్ప ఇంకెవరూ లేనట్లు అనిపిస్తుంది. ఈ చిత్రంలో దాక్కున్న ఆ వ్యక్తిని గుర్తించేందుకు చాలా మంది ప్రయత్నిస్తున్నారు. అయితే కొందరు మాత్రమే కనిపెట్టగలుగుతున్నారు. ఇంకెందుకు ఆలస్యం మీరూ ప్రయత్నించి చూడండి. ఒకవేళ ఇప్పటికీ మీరు ఆ వ్యక్తిని గుర్తించలేకుంటే మాత్రం.. ఈ కింద ఇచ్చిన చిత్రం చూసి సమాధానం తెలుసుకోవచ్చు.

## టాటూలకు సంబంధించి ఆసక్తికర విషయం!



చాలా మంది టాటూలు వేయించుకుకోవడాన్ని ఇష్టపడుతుంటారు. మరికొంతమదైతే రెగ్యులర్ గా కొత్త కొత్త టాటాలను వేయించుకుంటూ ఉంటారు. ఈ క్రమంలో కొంతమంది పేరెంట్స్ పేర్లు రాయించుకుంటే.. మరికొంతమంది ప్రియుడు, ప్రియురాలి పేర్లు రాయించుకుంటూ ఉంటారు. ఇంకొంత మంది పిల్లల పేర్లు, దేవుళ్ల బొమ్మలతో టాటూలు వేయించుకుంటుంటారు. ఈ క్రమంలో టాటూల గురించి ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. అవును... టాటూలంటే కొంతమంది పిచ్చి ఇష్టం ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా కొంతమంది పైకి బహిరంగంగా కనిపించే చోట టాటూలు వేయించుకుంటే.. కొంతమంది బయటకు కనిపించకుండా వేయించుకుంటారు. ఈ క్రమంలో చాలా మంది రెగ్యులర్ గా వాటిని మారుస్తుంటారు. మరికొంతమంది వేయించుకున్న టాటూలను కొంతకాలానికి తీసేయాలని అనుకుంటూ ఉంటారు. దీనికోసం టాటూలను రిమూవ్ చేసే క్లీనిక్కులకు వెళ్తుంటారు. ఈ సమయంలో వారి సంఖ్య పెరుగుతుందని తెలుస్తుంది. వాస్తవానికి కొంతమంది చాలా ఇంట్రస్ట్ తో టాటూలు వేయించుకుంటే.. మరికొంతమంది మాత్రం ఎమోషన్ లో వేయించేసుకుంటారు. దీంతో కొంతకాలానికి వాటిని తొలగించాలని భావిస్తుంటారు. ఎమోషన్ లో నిర్ణయం తీసుకుని వేయించుకున్నంత సులువుగా వాటిని రిమూవ్ చేసుకోలేకపోతున్నామని విచారం వ్యక్తం చేస్తుంటారు. ఈ సమయంలో ఇలా టాటూలు వేయించుకున్న వారిలో కనీసం నలుగురిలో ఒక్కరు ఆ విషయంపై విచారం వ్యక్తం చేస్తున్నారంట. ఇందులో భాగంగా టాటూలు వేయించుకున్న నలుగురిలో ఒక్కరు ఆ విషయంపై విచారం వ్యక్తం చేస్తున్నారని పీటీఐ వార్తాసంస్థ వెల్లడించింది. ఈ క్రమంలోనే వాటిని తొలగించుకునేందుకు.. బెస్ట్ టాటూ క్లీనిక్స్ అంటూ గూగుల్ లో సెర్చ్ చేస్తున్నారని తెలిపింది. కాగా... టాటూలను తొలగించుకునే విషయంలో అనుభవజ్ఞులైన వారినే సంప్రదించాలని చెబుతారు. టాటూలను తొలగించే ప్రక్రియ లేజర్ ద్వారా ఉండటం వల్ల.. చర్మ పొర సున్నితత్వాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ పని చేస్తారు. పైగా ఈ ప్రక్రియ ఒక సెషన్ లో పూర్తయ్యేది కాదని అంటారు. ఇంక్, ఆర్ట్ స్టైల్, టాటూ సైజ్ మొదలైన విషయాలపై ఈ సెషన్స్ ఆధారపడి ఉంటాయి.

## ఇండియా టు ఇటలీ... శాకాహారులు ఎక్కువగా ఉన్న దేశాలివే!



కొంతమంది చిన్నప్పటి నుంచీ మాంసాహారులు అయినప్పటికీ.. కారణాలు ఏమైనా కాలక్రమంలో శాకాహారులుగా మారిపోతున్నారు. ఇంకొంత మంది పుట్టినప్పటి నుంచీ శాకాహారులుగా ఉన్నా తదనంతర కాలంలో మాంసాహారులవుతున్నారని అంటుంటారు. ఏది ఏమైనప్పటికీ.. ఎవరు ఎలా మారినప్పటికీ..అయితే ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తం గా చలా మంది ఇప్పుడు శాకాహారాన్ని అవలంభిస్తున్నారని అంటుంటారు. లైఫ్ స్టైల్ ఛేంజ్ లో భాగంగా ఆహారపు అలవాట్లనూ మారుస్తున్నారు. కొంతమంది హెల్త్ కాన్సియష్ కాస్త ఎక్కువ గా ఉండి కూడా ఇలాంటి నిర్ణయాలు చేస్తున్నారని చెబుతుంటారు. ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా శాకాహారుల సంఖ్య పెరుగుతుందని అంటుంటారు. ఈ నేపథ్యంలో ప్రపంచం వ్యాప్తంగా శాకాహారులు ఎక్కువగా ఉన్న టాప్ – 5 దేశాలను ఒకసారి పరిశీ లిద్దాం...!

**భారతదేశం:** అత్యధిక సంఖ్యలో శాకాహారం తినేవారు ఎక్కువగా ఉన్న దేశాల్లో అగ్రస్థానంలో ఉంది భారత్. ఇక్కడ ఉన్న జనాభాలో సుమారు 30శాతం మందికి పైగా ప్రజలు శాకాహారమే తింటారని చెబుతున్నారు. ఈ శాతంలో ప్రధాన వాటా హర్యానా, రాజస్థాన్ లలో నివసిస్తున్న ప్రజలని అంటుంటారు!

**ఇజ్రాయెల్:** ఇజ్రాయెల్ జనాభాలో సుమారు 13 శాతం మంది ప్రజలు శాకాహారులే. మనిషి తన ఆకలిని తీర్చుకోవడానికి జంతువులను చంపడాన్ని సమర్థించలేమని ఇక్కడ నివసించే కొంతమంది ప్రజానికం బలంగా నమ్ముతారంట.

**తైవాన్:** శాఖాహర ఆహారాన్ని భుజించే జనాభా ఎక్కువగా ఉన్న దేశాల్లో తైవాన్ మూడో స్థానంలో ఉంది. ఇక్కడున్న మొత్తం జనాభాలో 12 శాతం మంది ఇక్కడ శాకాహారాన్నే అనుసరిస్తున్నారు. ఇక్కడ వెజ్ రెస్టారెంట్స్ చాలానే ఉన్నాయి.

**ఇటలీ:** ఇటలీ జనాభాలో సుమారు 10 శాతం మంది ప్రజలు వెజిటేరియన్స్. వాస్తవానికి ఇటలీ నాన్ వెజ్ వంటకాలకు ఎక్కువ ప్రసిద్ధి చెందినప్పటికీ.. ఇక్కడ శాకాహారుల సంఖ్య కూడా వేగంగా పెరుగుతోందని తాజా నివేదికలు చెబుతున్నాయి.

**ఆస్ట్రియా:** ప్రపంచ వ్యాప్తంగా శాకాహార ఆహారాన్ని అనుసరించే వ్యక్తుల విషయంలో ఆస్ట్రియా ఐదో స్థానంలో ఉంది. ఇక్కడ సుమారు 9 శాతం మంది ప్రజలు కూరగాయలను తినేందుకే ఇష్టపడుతున్నారు.

# పర్యావరణహితంగా ఉపాధి మార్గంగా



స్వశక్తితో ఎదగాలన్న తపన ఆమెను కుదురుగా కూర్చోనివ్వలేదు. ఆ తపనతోనే లక్షల రూపాయలు తెచ్చిపెట్టే కొలువు వదిలేసి... భర్త, సోదరుడితో కలిసి అంకుర సంస్థను నెలకొల్పారు. ఆహార పదార్థాల కోసం ప్లాస్టిక్ రహిత కంటైనర్ల తయారీతో... పర్యావరణహిత ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. ఐదున్నరేళ్లలో కంపెనీని ఐదు కోట్లకు పైబడిన టర్నోవర్‌కు తీసుకువెళ్లి... తనలాంటి ఎంతోమంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ధన్విత సత్యానంద్ కథ ఇది. “చదువుకొనే రోజుల్లో నాకంటూ ప్రత్యేకమైన లక్ష్యాలేవీ లేవు. మంచి మార్కులు తెచ్చుకోవాలి. అందరు అమ్మాయిల్లా మంచి ఉద్యోగంలో స్థిరపడాలి. ఇవే నా కోరికలు. కానీ ఒక్కసారి కొలువులో కుదురుకున్నాక... నా గురించి నేను ఆలోచించడం మొదలుపెట్టాను. అప్పుడే అర్థమైంది... ఇది కాదు నేను కోరుకున్న జీవితం అని. నాకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలి. కష్టపడి పని చేసి మరికొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కోరుకున్నా. ఇదే విషయం మావారు శ్రీనిధి రాఘవన్, నా సోదరుడు భరత్ సత్యానంద్‌లకు చెప్పాను. వారూ అందుకు మద్దతునిచ్చారు. అలా ముగ్గురం కలిసి పలు బిజినెసలు చేసి, చివరకు ‘ఏకాజ్’ స్టార్టప్‌ను నెలకొల్పాం. ఈ కంపెనీ ద్వారా మేం కోరుకున్నట్టే మరికొందరికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వగలుగుతున్నాం. దీని వెనుక ఎన్నో ఏళ్ల శ్రమ, త్యాగాలు ఉన్నాయి. కర్ణాటక టుమ్కూరు జిల్లా మధుగిరి మాది. పాఠశాల విద్యాభ్యాసం తరువాత డిగ్రీ కోసం బెంగళూరుకు వచ్చాను. 2007లో ‘మహావీర్ జైన్ కాలేజీ’ నుంచి బీఎస్సీ డిగ్రీ, 2010లో పూణె ‘సింబియోసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ’ నుంచి ‘ఎడ్యుకేషన్ అడ్మినిస్ట్రేషన్’లో పీజీ పట్టాలు అందుకున్నాను. పీజీ అవ్వగానే బెంగళూరు ‘ఆడెన్ పబ్లిక్ స్కూల్’లో అడ్మినిస్ట్రేటివ్ కోఆర్డినేటర్‌గా చేరడంతో నా ఉద్యోగ జీవితం ప్రారంభమైంది.

**ఉద్యోగాలు మారినా...**

స్కూల్లో ఎక్కువ కాలం పని చేయలేకపోయాను. ఏడాది తిరక్కుండానే ఓ ఫైనాన్సియల్ కంపెనీలో రెండేళ్లకు పైగా సేవలు అందించాను. కార్పొరేట్ కొలువు, దానికి తగిన జీతం అన్నీ బానే ఉన్నాయి. జీవితం సంతోషంగానే సాగిపోతోంది. కానీ ఏదో వెలితి. రాఘవన్, భరత్‌లదీ అదే పరిస్థితి. ఐటీ కంపెనీల్లో మంచి హోదాల్లో ఉన్నారు. కానీ రొటీన్ పని... ఒక మూస పద్ధతికి అలవాటుపడిపోయాం. మాకు అలా ఉండడం నచ్చలేదు. ఉద్యోగాలు మారినా సంతృప్తి లేకపోవడంతో ముగ్గురం రాజీనామా చేసేశాం. సొంతంగా ఏదైనా వ్యాపారం మొదలుపెట్టాలని నిర్ణయించుకున్నాం. అలా 2015లో బెంగళూరులోనే ‘కార్టియర్ హోటల్స్’ పేరుతో ఫోర్ స్టార్ హోటల్ ఒకటి ప్రారంభించాం. అయితే అందులో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి.

**అప్పుడే తెలిసింది...**


ఆతిథ్య, ఆహార రంగాల్లో ముడిసరుకు సేకరించడం, వినియోగించడం మధ్యన అంతరంవల్ల ఎంతో సమయం, వనరులు వృథా అవడాన్ని గమనించాం. సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సమస్యకు పరిష్కారం చూపాలనుకున్నాం. ఈ ఆలోచనతోనే మా రెండో వెంచర్ ‘ఆగ్రైన్జ్ సొల్యూషన్స్’ సంస్థను నెలకొల్పాం. ముడిసరుకు కొనుగోలులో వృథాను సాధ్యమైనంత తగ్గించడంపై దృష్టి పెట్టాం. చీజ్, బటర్ తదితర 450 రకాల ఉత్పత్తులను సరఫరా చేసేవాళ్లం. అదే సమయంలో కొవిడ్ విజృంభించడంవల్ల డిమాండ్ తగ్గి, నష్టాలు పెరిగాయి. అవి భరించలేక, సంస్థను పక్కన పెట్టేశాం. అరుతే దిగులు పడలేదు. మరో వినూత్న ఆలోచనతో 2020 చివర్లో ‘ఏకాజ్ బయోవేర్’ను ప్రారంభించాం. ఆహార పరిశ్రమకు ప్యాకింగ్ కంటైనర్లను సరఫరా చేసే సంస్థ ఇది.

**పర్యావరణ హితం...**

మన దగ్గర ప్లాస్టిక్ నిషేధం అంటున్నారు కానీ... అది పూర్తి స్థాయిలో అమలు కావడంలేదు. దానివల్ల భూమికి భారం పెరిగిపోతోంది. పర్యావరణానికి ఎనలేని నష్టం వాటిల్లుతోంది. వీటిని దృష్టిలో పెట్టుకొని బయోడీగ్రేడబుల్ ప్యాకింగ్ మెటీరియల్స్ తీసుకువస్తున్నాం. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పేపర్‌తో కప్స్, బౌల్స్, డబ్బాలు తయారు చేస్తున్నాం. ఫుడ్ డెలివరీ సమయంలో ఇవి లీకవుతాయనే సందేహాలు మా కస్టమర్ల నుంచి ఉత్పన్నమయ్యాయి. అయితే మేం రూపొందించేవాటికి ఆ సమస్య లేదు. దీని కోసం కంటైనర్లకు ప్రత్యేక కోటింగ్ వేస్తాం. వాడి పడేసిన ఆరు నెలల్లో ఇవి మట్టిలో కలిసిపోతాయి. మా ఉత్పత్తులు ‘సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ’ (సిపెట్) ధృవీకరించినవి.”

**ఐదు కోట్లు దాటిన ఆదాయం...** మా సంస్థ నెలకొల్పి ఐదేళ్లు పూర్తయింది. ఆరంభంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా, క్రమంగా అనుభవం గడించి, సమష్టి కృషితో నిలదొక్కుకున్నాం. ప్యాకింగ్ కంటైనర్ల తయారీకి ప్రత్యేక మిషన్లు ఏర్పాటు చేశాం. ఒక్కో మిషన్ నిమిషానికి నలభై నుంచి నలభై ఐదు డబ్బాలు ఉత్పత్తి చేస్తుంది. 50 ఎంఎల్ నుంచి 1000 ఎంఎల్ వరకు కాగితం డబ్బాలు సరఫరా చేస్తున్నాం. ఇప్పటివరకు కప్స్, బౌల్స్, కంటైనర్లు, మూతలు, బాక్స్ తదితర అన్నీ కలిపి నాలుగు కోట్ల యూనిట్స్ విక్రయించాం. 5.2 కోట్ల రూపాయల వార్షిక ఆదాయాన్ని రాబట్టిగలిగాం. అన్నిటికంటే ముఖ్యంగా నాలుగు లక్షల కిలోల ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించగలిగాం. తద్వారా ఆహార పరిశ్రమ ద్వారా వెలువడుతున్న కాలుష్యాన్ని కొంతవరకు అరికట్ట గలిగాం. అందుకే ఈ ప్రయాణం మాకు లాభాలనే కాదు, ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇస్తోంది.

# మీరు ఏ జనరేషన్ కి చెందినవారో ఎలా తెలుసుకోవాలంటే..?




ఓ వ్యక్తి గుర్తింపు, ప్రవర్తన, జీవితంపై దృక్పథం గురించి అంతర్దృష్టులను ‘తరం’ అనేది తెలుపుతుందని అంటారు. ప్రతీ తరం వారి వారి దృక్కోణాలు, కమ్యూనికేషన్ శైలులను రూపొందించే ప్రత్యేక అనుభవాలను, సాంకేతిక పురోగతిని కలిగి ఉంటాయి. ఈ సందర్భంగా ఎవరు ఏ తరానికి చెందినవారు అనేది ఎలా తెలుసుకోవాలో ఇప్పుడు చూద్దామ్! మీరు ఏ జనరేషన్ కి చెందినవారో ఎలా తెలుసుకోవాలంటే..? ఓ వ్యక్తి గుర్తింపు, ప్రవర్తన, జీవితంపై దృక్పథం గురించి అంతర్దృష్టులను ‘తరం’ అనేది తెలుపుతుందని అంటారు. 21 2024 4:00 ఓ వ్యక్తి గుర్తింపు, ప్రవర్తన, జీవితంపై దృక్పథం గురించి అంతర్దృష్టులను ‘తరం’ అనేది తెలుపుతుందని అంటారు. ప్రతీ తరం వారి వారి దృక్కోణాలు, కమ్యూనికేషన్ శైలులను రూపొందించే ప్రత్యేక అనుభవాలను, సాంకేతిక పురోగతిని కలిగి ఉంటాయి. ఈ సందర్భంగా ఎవరు ఏ తరానికి చెందినవారు అనేది ఎలా తెలుసుకోవాలో ఇప్పుడు చూద్దామ్! 0.92% అవును... పలు అంశాలను ప్రాతిపదికగా తీసుకుని తరాలకు కాల పరిధులను నిర్ణయించారు. ప్రస్తుతం ఆల్ఫా గా చెబుతోన్న ఆరో జనరేషన్ నడుస్తుండగా.. మిగిలిన ఐదు జనరేషన్లూ.. సాంప్రదాయవాదులు, బేబీ బూమర్స్, జెనరేషన్ ఎక్స్, మిలీనియల్స్, జెనరేషన్ జెడ్ గా విభజించబడ్డారు. వీరిలో 1925 నుంచి 1945 మధ్య జన్మించిన వారిని సంప్రదాయవాదులుగా అభివర్ణించారు!

**బూమర్స్ జనరేషన్:** 1946 నుంచి 1964 మధ్య జన్మించిన వారిని బూమర్ జనరేషన్ కి చెందినవారు అని అంటారు. వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న కాలంలో పెరగగా.. బలమైన నీతిని, వృత్తి నైపుణ్యాలను, సంప్రదాయ విలువలకు వీరు ప్రసిద్ధి చెందినవారిగా అభివర్ణించబడ్డారు.

**జనరేషన్ ఎక్స్:** 1965 నుంచి 1980 మధ్య జన్మించిన వారు జనరేషన్ ఎక్స్. వీరు.. స్వాతంత్ర్యం, ‘వర్క్ – లైఫ్’ బేలెన్సింగ్ పై బలమైన ప్రాధాన్యతను కలిగి ఉంటారు. తమ బూమర్ తల్లితండ్రుల అంకితభావాన్ని, వారి వృత్తిపట్ల విధేయతను చూస్తూ వీరు పెరిగినవారు. వీరు స్వంత వృత్తిపరమైన విలువలను రూపొందించారు!


**మిలీనియల్ జనరేషన్:** 1981 నుంచి 1996 మధ్య జన్మించినవారిని మిలీనియల్స్ అంటారు. వీరు సామాజిక న్యాయం, వ్యక్తిగత నెరవేర్పుకు విలువనిచ్చే సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉంటారని అంటారు. జనరేషన్ జెడ్: 1997 తర్వాత జన్మించిన వారిని జనరేషన్ జెడ్ (జెన్ – జెడ్) గా పేర్కొంటారు. వీరు వారి వారి సృజనాత్మకత, అనుకూలతలతో పాటు ప్రపంచ సమస్యల పట్ల ఆందోళనకు ప్రసిద్ధి చెందిన వారిగా అభివర్ణించబడతారు! ఈ క్రమంలో... మిలీనియల్స్, జెన్ జెడ్ కు చెందినవారు సాంకేతికత, సౌకర్యవంతమైన పని వాతావరణాలను స్వీకరించే అవకాశం ఉండగా.. బూమర్ లు, జెన్ ఎక్స్ లకు చెందిన్నవారు తరచూ నిర్మాణాత్మక, సాంప్రదాయ విధానాలను ఇష్టపడతారని అంటారు.

# అంతరిక్షంలో వ్యోమగాములు దుస్తులు ఉతుక్కుంటారా?



ఒకప్పుడు అంతరిక్ష యాత్రలంటే కొన్ని రోజుల పాటు సాగేవి. కానీ నేటి జమమానాలో వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఏకంగా వారాలు నెలల పాటు గడుపుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో వాళ్లు ఏ దుస్తులు వేసుకుంటారు? రోజూ దుస్తులు మార్చుకుంటారా? వాటిని ఉతుక్కుంటారా అనే సందేహాలు కలగకమానవు. నిపుణులు చెప్పేదాని ప్రకారం, అంతరిక్షంలోని పరిస్థితుల కారణంగా దుస్తులు త్వరగా పాడవుతాయట. దీనికి పరిష్కారంగా వ్యోమగాములు తమ యాత్రకు కావాల్సినన్ని దుస్తులను వెంట తీసుకెళతారు. అంతరిక్షంలో ప్రతి నీటి చుక్కా అమూల్యమైనది. కాబట్టి నీటి పొదుపు అత్యవసరం. దీంతో, అంతరిక్షంలో దుస్తులను ఉతికే ప్రయత్నమే ఉండదని నిపుణులు చెబుతున్నారు వ్యోమగాములు సుదీర్ఘకాలంలో పాటు అంతరిక్షంలో ఉన్నా వారు దుస్తులను మాత్రం ఉతుక్కోరు. ఇందుకు బదులు విడిచిన దస్తులను వారు భూమ్మీదకు తిరిగొచ్చేటప్పుడు వెనక్కు తెచ్చేస్తారు. ఇక అంతరిక్ష కేంద్రంలో ఉండిపోయిన వారి కోసం క్రమం తప్పకుండా కొత్త దుస్తుల సరఫరా జరుగుతుంటుందట. ఇక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్నప్పుడు వ్యోమగాములు ఒకే జతను రోజులు లేదా వారాల తరబడి వాడతారు. అయితే, ఐఎస్ఎస్‌లో దుమ్ము అనేదే ఉండదు కాబట్టి దుస్తులు మాసిపోవడం ఉండదు. అయితే, వ్యోమగాములు తమ ఆరోగ్యం కాపాడుకునేందుకు అంతరిక్షంలో క్రమం తప్పకుండా కసరత్తులు చేయాల్సి ఉంటుంది. ఫలితంగా చెమటపట్టి దుస్తులు మురికిగా మారతాయి. అయితే, అంతర్జాతీయ అందరిక్ష కేంద్రంలో ఉష్ణోగ్రత ఎప్పుడు వ్యోమగాములకు అనువైన విధంగా నియంత్రిస్తారు. దీంతో, దుస్తులు తరచూ మార్చుకోవాల్సిన అవసరం ఉండదని నిపుణులు చెబుతున్నారు. ఇక మాసిన దుస్తులను తిరిగి శుభ్రపరిచి పునర్వియోగించుకునేందుకు వాటిని భూమ్మీదకు చేరుస్తారు. కొన్ని సందర్భాల్లో అవి భూవాతావరణంలోకి వచ్చేటప్పుడు మండి మసి అయిపోయేలా చేస్తారు. అయితే, భవిష్యత్తులో స్పేస్ మిషన్లు మిక్కిలి సంఖ్యలో జరిగే అవకాశం ఉండటంతో దుస్తులు ఉతుక్కోవడానికి సంబంధించి శాశ్వత పరిష్కారంపై శాస్త్రవేత్తలు ఇప్పటికే దృష్టి పెట్టారు. భూమ్మీద కంటే 50 శాతం తక్కువ నీటితో దుస్తులు ఉతికేందుకు ఉపయోగపడే ప్రత్యేక డిటర్జెంట్‌ను శాస్త్రవేత్తలు 2023లో కనుగొన్నారు. దీని పైరు ట్రైడ్ ఇన్ఫినిటీ. అయితే, నానా దీన్ని ఇంకా వినియోగంలోకి తీసుకురాలేదు.

# ఉద్యోగుల్ని బలవంతంగా తొలగిస్తున్నారంటూ వార్తలు..
# వివరణ ఇచ్చిన ఇన్ఫోసిస్!




ఇన్ఫోసిస్ మైసూరు క్యాంపస్‌లో 700 మంది ఉద్యోగుల్ని బలవంతంగా తొలగించారంటూ జాతీయ మీడియా లో వచ్చిన వార్తలపై సంస్థ తాజాగా స్పందించింది. తాము నిర్వహించే పనితీరు ముదింపులో ఉత్తీర్ణులయ్యే ఫ్రెషర్లనే సంస్థలో కొనసాగిస్తామని స్పష్టం చేసింది. తాము అనుసరించే పనితీరు ముదింపు ప్రక్రియ కొత్తదేమీ కాదని, సంస్థలో రెండు దశాబ్దాలుగా అమల్లో ఉందని పేర్కొంది. మైసూరు క్యాంపస్‌లో ఫ్రెషర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ఆ తరువాత వారి పనితీరుపై జరిగే అంతర్గత ముదింపులో ఉత్తీర్ణులైతేనే సంస్థలో కొనసాగుతారని పేర్కొంది. ఉద్యోగుల ఎంపిక ప్రక్రియలో మేము కచ్చితమైన ప్రమాణాలు పాటిస్తాము. ఫ్రెషర్ల విస్తృత ప్రాథమిక శిక్షణ అనంతరం వార పనితీరుపై అంతర్గత ముదింపు జరుగుతుంది. దీన్ని పాసయ్యేందుకు ప్రతి ఫ్రెషర్‌కు మూడు అవకాశాలు ఉంటాయి. ఆ తరువాత కూడా ఉత్తీర్ణత సాధించలేని వారు సంస్థలో కొనసాగజాలరు. ఈ విషయాన్ని కాంట్రాక్ట్‌లో కూడా పేర్కొన్నాము. మా క్లైంట్స్ కోసం నిపుణులైన సిబ్బంది అందుబాటులో ఉండేలా చేయడమే ఈ ప్రక్రియ లక్ష్యం” అని ఇన్ఫోసిస్ వివరణ ఇచ్చింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఉద్యోగులను బృందాలుగా పిలిపించి తొలగింపు విషయాన్ని పేర్కొన్నారు. ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేసేందుకు బౌన్సర్లను కూడా ఏర్పాటు చేశారని నేసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనెట్ (ఎన్ఐటీఈఎస్) అనే సంస్థ జాతీయ మీడియాకు వెల్లడించింది. పరస్పర అంగీకారంతో సంస్థను వీడుతున్నట్టు లేఖలపై సంతకాలు చేయాలని వారిని బలవంతం చేసినట్టు పేర్కొంది. సెవరెన్స్ ప్యాకేజీలేమీ లేకుండా సాయంత్రానికల్లా క్యాంపస్ వీడాలని పేర్కొన్నట్టు ఎన్ఐటీఈఎస్ అధ్యక్షుడు హర్‌ప్రీత్ సింగ్ సలూజా పేర్కొన్నారు. ఎన్ఐటీఈఎస్ సంస్థ ఇన్ఫోసిస్‌పై కార్మిక శాఖలో ఫిర్యాదు చేసేందుకు కూడా సిద్ధమైనట్టు సమాచారం.